'ఏటీఎం' డబ్బుల చోరీ!

- మిషిన్‌లో డబ్బులు నింపేందుకు వెళ్లిన సిబ్బంది
- బయట వ్యాన్‌లో ఉన్న రూ.17 లక్షలు ఎత్తుకెళ్లిన ఇద్దరు దుండగులు
- ఆ తర్వాత కనిపించకుండా పోయిన ఏటీఎం వ్యాన్ డ్రైవర్
- హైదరాబాద్‌లోని మలక్‌పేటలో ఘటన
- సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు

మలక్‌పేట్, జూన్ 23 (విజయక్రాంతి): ఏటీఎంలకు నగదు సరఫరా చేసే వాహనంలో ఉన్న రూ.17 లక్షల నగదును ఇద్దరు దుండగులు చోరీ చేసి పరారయ్యారు. ఈ ఘటన హైదరాబాద్ నగరంలోని ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. రీనబజార్–సంతోష్‌నగర్ ప్రధాన రహదారిపై ఉన్న ఏటీఎంలో నగదు నింపేందుకు నగదుతో వ్యాన్‌లో సిబ్బంది చేరుకున్నారు. ఏటీఎంలో నగదు నింపేందుకు సిబ్బంది లోనికి వెళ్లగా బయట వ్యాన్‌లో ఉన్న రూ.17 లక్షల నగదును బైక్‌పై వచ్చిన ఇద్దరు దండగులు ఎత్తుకెళ్లారు. ఆ తర్వాత వ్యాన్ డ్రైవర్ కూడా కనిపించకుండా పోయాడు. సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు తప్పించుకున్న మార్గాలను గుర్తించేందుకు పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. వ్యాన్ డ్రైవర్ ప్రమేయం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

రైతులపై ప్రయోగమా?

- విడుదల కాని వరి వంగడాల సాగుకు సర్కారు సై
- మార్కెట్‌లోకి రాని కేఎన్ఎం 7715
- నాటాలంటూ ప్రభుత్వం రూల్
- ఈవానాకాలం ఏడు రకాల సన్నాలకే బోనస్
- రెండు ప్రైవేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చడానికేనా?
- సర్కార్ సరికొత్త మెలికపై అనుమానాలు
- ఆంక్షలపై అన్నదాత ఆగ్రహం

మేడ్చల్, జూన్ 23 (విజయక్రాంతి): ఏడు రకాల వడ్లకే బోనస్ ఇవ్వాలన్న సర్కారు నిర్ణయం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ శాఖ ఎంపిక చేసిన ఏడు రకాల్లో రెండు ప్రైవేటు కంపెనీలకు చెందినవి ఉండడంతో.. వాటికి లబ్ధి చేకూర్చడానికి ఈ నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేగాక మరొక రకం ఇంతవరకు మార్కెట్‌లోకి అధికారికంగా విడుదల కాలేదు. కానీ, ఆ విత్తనాన్ని నాటాలని ప్రభుత్వం సూచించడం విస్మయం కలిగిస్తోంది. పరిశోధనలకే పరిమితమైన వంగడాలను నాటాలనడం రైతులపై ప్రయోగం చేయడమేనన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు బోనస్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ, కేవలం సన్న రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామని సర్కారు మెలిక పెట్టింది. బోనస్ వస్తుందన్న ఆశతో రైతులు సన్న రకాలు సాగు చేశారు. అయితే, ప్రభుత్వం ఈ వానాకాలం సరికొత్త మెలికలు పెట్టింది. గతంలో 33 రకాలకు బోనస్ చెల్లించగా, ఈసారి అందులో నుంచి 26 రకాలను తొలగించింది. కేవలం 7 రకాలకు మాత్రమే చెల్లిస్తామని, ఆ రకాలను ప్రకటించింది.

రెండు ప్రైవేట్ కంపెనీలు మహారాష్ట్రకు చెందినవి..

రెండు ప్రైవేటు కంపెనీలకు లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం ఏడు రకాల సన్నాలకే బోనస్ నిర్ణయం తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీపీటీ 5204 (సాంబ మసూరి), ఆర్ఎన్ఆర్ 15048(తెలంగాణ సోనా), హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎం 1638 (కూనారం సన్నాలు), డబ్ల్యూజీఎల్ 44(సిద్ధి), కేఎన్ఎం 7715 రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించింది. ఇందులో 5 రకాలు ప్రభుత్వానికి చెందినవి కాగా, రెండు రకాలు మహారాష్ట్రకు చెందిన ప్రైవేటు కంపెనీలవి. ప్రభుత్వ విత్తనాలను ఒక్కో ప్రాంతంలో ఒక్కో కారణంతో సాగు చేయడానికి రైతులు ఇష్టపడరు. అయినప్పటికీ ఆ రెండు కంపెనీలకు చెందిన విత్తనాలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. బీపీటీ 5204 (సాంబ మసూరి) 150 రోజుల పంట. దీనికి మే 15వ తేదీ లోపే నారు పోయాల్సి ఉంటుంది. ఈ రకాన్ని తెలంగాణలో ఎక్కువగా సాగు చేయరు. నిజామాబాద్ జిల్లాలో బోధన్ డివిజన్‌లో మూడు నాలుగు మండలాల్లో మాత్రమే సాగు చేస్తారు. ఇక ఆర్ఎన్ఆర్ 15048(తెలంగాణ సోనా) రకం తినడానికి బాగుంటుంది. డయాబెటిక్ రోగులు కూడా ఎక్కువగా ఇష్టపడుతారు. కానీ, సాగుపరంగా వర్షంలో పండదు. ఆగస్టులో నాటుకోవలసి ఉంటుంది. కాటుక తెగులు ఎక్కువగా సోకుతుంది.

ప్రయోగశాల నుంచి పొలంలోకి..

ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల్లో కేఎన్ఎం 7715 ఒకటి. దీన్ని కూనారం వరి పరిశోధన కేంద్రంలో రూపొందించారు. ఈ రకానికి



పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయి. కానీ, వీటిని వ్యవసాయ శాఖ అధికారికంగా మార్కెట్‌లోకి విడుదల కాలేదు. అధికారికంగా విడుదల కానందున విత్తనాలు విక్రయించడానికి వీల్లేదు. ఒక విత్తనం అధికారికంగా విడుదల కావాలంటే చిరు సంచుల పథకం కింద రైతులు మూడేళ్లు ప్రయోగాత్మకంగా పండించాలి. ఈ మూడేళ్లలో దిగుబడి, నాణ్యత, తెగుళ్లను తట్టుకోవడం తదితర సమాచారం సేకరిస్తారు. మంచి ఫలితాలు కనబడితే ప్రభుత్వం ప్రపోజ్ చేస్తుంది. వెరైటీ రిలీజ్ కమిటీ సమావేశమై దీనిపై నిర్ణయం తీసుకుంటుంది. ఈ రకం రిలీజ్ కమిటీకి ప్రపోజ్ చేశారు. కానీ ఇంకా నిర్ణయం వెలువడ లేదు. సీడ్ సర్టిఫై ఏజెన్సీ కూడా సర్టిఫై చేయాలి. అప్పుడే విత్తనాలు విక్రయించడానికి వీలవుతుంది.

ఇప్పటికే నార్లు పోసిన రైతులు

ఏడు రకాలకే బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వ ప్రకటన పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలామంది రైతులు విత్తనాలు కొనుగోలు చేసుకోగా, మరికొందరు బోరుబావుల కింద నారు పోసుకు న్నారు. నారు పోసుకున్న రైతులు తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సన్న రకాల సాగుకు ఆంక్షలు పెట్టడం ఏమిటని అంటున్నారు.

ప్రైవేటు విత్తన కంపెనీలకు శరాఘాతం

ప్రభుత్వ నిర్ణయం ప్రైవేటు విత్తన కంపెనీలకు శరాఘాతమైంది. అన్ని కంపెనీలు వానాకాలం పంటకు విత్తనాలు సిద్ధం చేశాయి. ప్రభుత్వం అకస్మాత్తుగా ఏడు రకాలకే బోనస్ అని ప్రకటించడంతో తమ పరిస్థితి ఏమిటని? కంపెనీల యజమానులు వాపోతున్నారు. ఒక ఏడాది ముందుగా ప్రకటిస్తే కంపెనీలు విత్తనాల ఉత్పత్తి బందు చేస్తాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల రైతులు, ప్రైవేట్ విత్తన కంపెనీల వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆంక్షలు వచ్చే సంవత్సరం నుంచి పెడితే బాగుంటుందని అంటున్నారు.

పాఠశాలల బంద్ విజయవంతం

- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు

హైదరాబాద్, జూన్ 23 (విజయక్రాంతి): ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్రచేస్తూ.. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విచ్చలవిడి ఆర్థిక దోపిడీకి కొమ్ము కాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ చేపట్టిన పాఠశాలల బంద్ విజయవంతమయ్యిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు మంగళవారం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో పేద పిల్లలకు విద్యను దూరం చేయడం కోసమే 23 వేల పాఠశాలలను మూసివేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో లక్షలాది ఫీజులు వసూలు చేస్తున్న ఆయా యాజమాన్యాలపై చర్యలు లేవని, ఫీజుల నియంత్రణ చట్టం హామీ గాలికొదిలేశారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల భూములను కాజేసేందుకే రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ బడులను మూస్తున్నారా? అనే అనుమానం కలుగుతుందన్నారు. పాఠశాలలు తెరిచి వారం అవుతున్నా విద్యార్థులకు యూనిఫామ్స్ అందలేదంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో ఇట్టే అర్థమవుతుందని మండిపడ్డారు. బంద్‌కు తల్లిదండ్రులు, విద్యార్థులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న సందర్భంలో కొంతమంది పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారని తెలిపారు.

స్వచ్ఛందంగా బంద్ పాటించిన ప్రైవేట్ స్కూళ్లు..

ఏబీవీపీ బంద్‌ను ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా పాటించాయి. దాదాపు మండలం, జిల్లా, పట్టణ కేంద్రాల్లోని పాఠశాలలకు ముందే యాజమాన్యాలు సెలవును ప్రకటించాయి. కానీ కొన్ని చోట్ల మాత్రం పాఠశాలలు నడిచాయి. ఇక ప్రభుత్వ పాఠశాలలను ఏబీవీపీ కార్యకర్తలు దగ్గరుండి మూయించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని లోక్‌భవన్ పాఠశాలను బంద్ చేయించేందుకు వెళ్లిన రాష్ట్ర కార్యదర్శి రాంబాబును, ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

మెట్రోపై రేవంత్ కన్ను!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు ఇప్పటికే పూర్తి అయ్యేదని, లక్షల మంది ప్రజలకు ట్రాఫిక్ తిప్పలు తప్పేవని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని ఏదో అడిగినట్లు, కేంద్రం నుంచి కిషన్‌రెడ్డి ఏదో తీసుకువచ్చినట్లు కలిసి ఢిల్లీలో మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని అన్నారు. హైదరాబాద్‌లో అడ్డగోలుగా విమర్శలు చేసుకొని, ఢిల్లీలో కలిసి నట్టు నాటకాలు ఆడుతూ కేవలం ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేసిన రేవంత్‌రెడ్డిని, మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ప్రజలు గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి చేసే కుంభకోణం గురించి ముందే చెప్తూ వస్తున్నామని, ఈసారి కూడా మెట్రో రైలు పేరుతో చేయబోతున్న కుంభకోణం గురించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. మెట్రో దగ్గర ఉన్న 30 వేల కోట్ల విలువైన భూములను భవిష్యత్తులో ఎవరు కొంటారు, ఎవరు అమ్ముతారు, అవన్నీ చివరికి రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఎలా చేరుతాయో అన్ని ప్రజల ముందుకే వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టి వదిలేసిన హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుని 70 శాతానికి పైగా కేసీఆర్ పూర్తి చేసి అందుబాటు లోకి తెచ్చారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి కలిసి ఎన్ని డ్రామాలు ఆడినా ఖచ్చితంగా హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రాజెక్టు మరోసారి పట్టా లు ఎక్కాలి అంటే, ఎక్కాలి అంటే ఖచ్చితంగా కేసీఆర్ తిరిగి రావాల్సిందే అని కేటీఆర్ అన్నారు.

రేవంత్‌రెడ్డికి తుగ్లక్, హిట్లర్ ఆదర్శం

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి తుగ్లక్, హిట్లర్ ఆదర్శంగా తీసుకున్నారని కేటీఆర్ విమర్శించారు. తుగ్లక్ ఆలోచన విధానం ఉంది కాబట్టే గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని రకాల ప్రజా ప్రయోజన ప్రాజెక్టులను, సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ, కనీసం తన సొంత ఆలోచన మేరకు కూడా ఏమీ చేయలేని పరిస్థితిలో రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షల మంది ఇండ్లను కూలగొట్టి, మూసీ ప్రాజెక్టు పేరుతో అక్రమాలకు తెరలేపారని ఆరోపించారు. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ చేసేందుకు డబ్బులు ఉంటాయి కానీ, ఇచ్చిన హామీలను, డిక్లరేషన్లను అమలు చేయడానికి మాత్రం డబ్బులు ఉండవని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అవినీతి, అక్రమాలను కోసం, స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లోకి మారారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి 9,500 కోట్ల అభివృద్ధి పనుల ప్రగతి నివేదికను విడుదల చేశారని, మరి రెండు సంవత్సరాలలో ఎన్ని నిధులు తెచ్చారో గాంధీ చెప్పాలన్నారు. శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగరాలి అంటే కార్యకర్తలంతా కలిసికట్టుగా కదం తొక్కాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ సమావేశంలో కేటీఆర్తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.

కార్యకర్తలకు షేక్‌హ్యాండ్ ఇస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఏసీబీకి చిక్కిన ఎస్ఐ

- రూ.లక్ష డిమాండ్ చేసిన నిందితుడు
- స్టేషన్ బెయిల్ ఇప్పిస్తానని ఒకరికి హామీ
- పీఎస్, ఎస్ఐ నివాసంలో ఏసీబీ సోదాలు
- గాంధీనగర్ పోలీస్ పరిధిలో ఘటన

ముషీరాబాద్, జూన్ 23(విజయక్రాంతి): స్టేషన్ బెయిల్ ఇప్పించడంతో పాటు భవిష్యత్తులో వేధించకుండా ఉండాలంటే లక్ష రూపాయలు డిమాండ్ చేసి రూ. 50 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడో ఎస్ఐ. సికింద్రాబాద్ గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. సోదరుల మధ్య గొడవ కారణంగా ఠాకూర్ అనే వ్యక్తిపై పీఎస్‌లో కేసు నమోదైంది. ఠాకూర్‌కు స్టేషన్ బెయిల్ ఇప్పించడంతో పాటు ముమ్మందు ఎటువంటి వేధింపులు ఉండొద్దంటే రూ.లక్ష ఇవ్వాలని ఎస్ఐ నర్సింహులు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఇచ్చిన సమాచారంతో కవాడిగూడ వద్ద రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్ఐ నర్సింహులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని హైదరాబాద్ రేంజ్1 ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ తెలిపారు. నిందితుడు నర్సింహులును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌తో పాటు, ఆయన నివాసంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

మా ఇండ్లకు పైసలివ్వండి సార్లూ!

(మొదటి పేజీ తరువాయి)

వాటాకు సంబంధించిన దాదాపు రూ. 60,000 చాలా మంది అకౌంట్లలో జమ కాలేదని తెలుస్తోంది.

పల్లెల్లోనే ఎందుకీ జాప్యం?

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలులో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోంది. మున్సిపల్ పరిధుల్లో ఆఖరి విడత నిధులు సాఫీగానే విడుదలవుతుండగా, గ్రామాల్లో మాత్రం నాల్గో వి డత బిల్లుల పంపిణీ పూర్తిగా నత్తనడకన సాగుతోంది. దీనికి ప్రధాన కారణం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ నిధుల కేటాయింపుల్లో ఏర్పడిన ప్రతిష్టంభన. ప్రస్తుతం మంజూరైన 3.68 లక్షల ఇండ్లలో దాదాపు లక్షకు పైగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 6 వేల కోట్లకు పైగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. నాలుగో విడత విడుదల చేయకపోవడానికి కేంద్రం నుంచి రావాల్సిన రూ.2,500 కోట్ల ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు రాకపోవడమే కారణమని చెబుతున్నారు. అం దుకే రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ బిల్లును హోల్ట్‌లో పెట్టినట్టు తెలుస్తోంది. ఈ ని ధుల విడుదల చేస్తేనే పల్లెల్లో ఇందిరమ్మ ఆఖరి బిల్లుల కష్టాలు తీరనున్నా యి. అదే మున్సిపాలిటీల్లో ఆఖరి విడత నిధులు సాఫీగానే విడుదల వుతున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం
కలెక్టర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
రూఢీ ప్రకటన
ఫారం నెం: VII
(చట్టం 2013/30 లోని సెక్షన్ 19(1)ని సబ్ రూల్ (1)-రూల్ 25 ప్రకారం)

G1/3082/2026 తేది: 29-05-2026
ఫైల్ నెం. B/184/2025 తేది: -05-2026

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన గోరెంకలపల్లి గ్రామము నకరేకల్ మండలము నల్లగొండ జిల్లాలో విస్తీర్ణం ఎ.0.17 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా Distributory No. D-40 of Package No.79 Under AMRPSLBC Project కొరకు అవసరము అయియున్నదని భావించబడినది
కావున ఇట్టి రూఢీ ప్రకటన గోరెంకలపల్లి గ్రామము నకరేకల్ మండలము నల్లగొండ జిల్లాలో విస్తీర్ణం ఎ.0.17 గుంటల భూమి పైన తెలిపిన ప్రాజెక్టు నిమిత్తం భూసేకరణ అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా జారీచేయనైనది.

గ్రామము: గోరెంకలపల్లి మండలం: నకరేకల్

క్రమ సంఖ్య	సర్వే నం.	టైటిల్ స్వభావము	భూమి స్వభావము	విస్తీర్ణం	పట్టాదారు పేరు/తండ్రి పేరు	సరిహద్దులు ఉ	ద	తూ	ప	భూమిపై చెట్లు & నిర్మాణాలు
1	166	పట్టా	మెట్ట	0.17	పెర్ల లచ్చయ్య తండ్రి ముత్తయ్య	191	164	165	167	–
మొత్తం విస్తీర్ణం ఎ. 0.17 గుంటలు										

ఇట్టి రూఢీ ప్రకటన చట్టం 30/2013లోని సెక్షన్ 15 క్రింద ఎట్టి అభ్యంతరాలు, ప్రజల వద్ద నుండి రాలేదు కావున జారీచేయడమైనది.
ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం మరియు జీవనోపాధి కల్పించబడు విస్తీర్ణము శూన్యం.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పై భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు, ఎ.యం.ఆర్. ప్రాజెక్ట్, విభాగము-1, నల్లగొండ నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు ఆర్.ఆర్.ఎల్.ఎ.యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, నల్లగొండ
సం/- అదనపు కలెక్టరు నల్లగొండ
సం/- జిల్లా కలెక్టరు నల్లగొండ

DIPR R.O. No. 333/LA/PP/ADVT/PUB/2026-27

PRUDENT ARC LIMITED
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 611, D మాల్, ప్లాట్ నం. A-1, నేతాజీ సుభాష్ ప్లేస్, పితంపురా, న్యూ ఢిల్లీ-110 034, Tel: +91-11-45320000 | Eamil Id: info@prudentarc.com
CIN: U74900DL2011PLC225445

డిమాండ్ నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు మరియు (సహ-రుణగ్రహీత) బ్యాంక్ నుండి వారి ద్వారా పొందిన రుణ సదుపాయల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది మరియు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 (2) క్రింద వారి చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపబడినవి కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి మరియు అందువల్ల ఈ బహిరంగ ప్రకటన విధానం ద్వారా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా	ఆస్తుల వివరాలు/ ఎన్‌ఫోర్స్ చేయదగిన సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీసు తేది	NPA తేది	బకాయి మొత్తం (నోటీసు తేదీ నాటికి)
1	దివ్య డెయిరీ ఫామ్ / UGMB-NMS0000021082	మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలం, సల్లోనిపల్లి గ్రామం వద్దగల ఇంటి నం. 2-143 (అసెస్‌మెంట్ నం. 295) కలిగిన ఆస్తి యావత్తూ, దిగువ కొలతలు మరియు సరిహద్దులు కలిగి ఉన్నవి మరియు సరిహద్దులు: ఏరియా వివరణ (చ.అడుగులు) ఏరియా (చ.గజాలు) ఏరియా (చ.మీటర్లు), ప్లింత్ ఏరియా/ బిల్డింగ్ ఏరియా (ACC రూఫ్) 241.77- ఖాళీ/ ఓపెన్ ఏరియా- మొత్తం విస్తీర్ణం- 519.76 448.55 **సరిహద్దులు: తూర్పు:** సిరంజి కృష్ణయ్య ఇల్లు, **పడమర:** వెంకటేసుల రాములు ఇల్లు, **ఉత్తరం:** 10 అడుగుల రోడ్డు, **దక్షిణం:** పి. ఆంజనేయులు ఇల్లు.	29-05-2026	05-03-2025	Rs.11,41,095 (08/05/2026)
2	అజయ్ కిరాణం అండ్ టిఫిన్ సెంటర్ / UGM-RLMS0000004890	సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, కాల్వపల్లి గ్రామం, రెసిడెన్షియల్ ఏరియా వద్దగల 242 చ.గజాలు= 203.28 చ.మీటర్ల విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్‌లో 425 చ.అడుగుల ఏ.సి.సి. ప్లింత్ ఏరియాతో అసెస్‌మెంట్ నం. 257 (పాత ఇంటి నం. 3-55), కొత్త ఇంటి నం. 3-52 కలిగిన ఇంటి స్థిరాస్తి యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** తోడబోయిన సైదులు ఇల్లు, **దక్షిణం:** నక్క వెంకన్న ఇల్లు, **తూర్పు:** బొమ్మకంటి అప్పారావు ఇల్లు, **పడమర:** గ్రామ పంచాయతీ సి.సి.రోడ్డు.	29-05-2026	01-02-2025	Rs.12,99,245 (08/05/2026)
3	A1 ఫుట్‌వేర్ / HCFMB-NSEC00001029813	తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలం, గున్‌ముక్ల గ్రామం వద్దగల మొత్తం ఏరియా: (519.30 చ.గజాలు) లేదా (434.19 చ.మీటర్లు) ఇంటి నం. 1-72 మరియు **తనఖాపెట్టిన ఆస్తి సరిహద్దులు: తూర్పు:** శౌరి జె. భీమన్న ఇల్లు మరియు శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ భూమి, **పడమర:** ఏ.ఉసేనప్ప మరియు పెద్ద కలప్పాగౌడ్ ఇల్లు, **ఉత్తరం:** జి.పి.రోడ్డు, **దక్షిణం:** శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ భూమి మరియు చాకలి శ్రీనివాస్ ఇల్లు.	29-05-2026	01-02-2025	Rs.17,99,403 (08/05/2026)
4	మదీనా కిరాణం అండ్ వాటర్ ప్లాంట్ / HCFM-RLSEC00001034394	నల్లగొండ జిల్లా, దామరచెర్ల గ్రామం మరియు మండలం, రెసిడెన్షియల్ ఏరియాలోగల భూమిలో భాగమైన 56 చ.గజాలు లేదా 46.82 చ.మీటర్ల విస్తీర్ణం బ్లాక్ నం.07, ఖాళీ ప్లాట్ డోర్ నం. 7-96 కలిగిన యావత్తూ యొక్క పూర్తి మరియు ఏకైక యజమాని మరియు శాంతియుత స్వాధీనదారు దీనిలో డిపాజిటర్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** పగిడి గుర్వయ్య ఇల్లు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** కుంటిగొర్ల కోటయ్య ఇల్లు.	29-05-2026	01-02-2025	Rs.16,89,426 (08/05/2026)
5	విజయ పౌల్ట్రీ ఫామ్ / UGMB-NMS0000056325	వనపర్తి జిల్లా, వనపర్తి మండలం, వనపర్తి టౌన్ కాశీంనగర్ గ్రామంలోగల 1210.00 చ.గజాలు లేదా 1011.68 చ.మీటర్ల విస్తీర్ణం, ఖాళీప్లాట్ సర్వే నం. 75/ఏ1/1/1/1 కలిగిన స్థిరాస్తి యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** కె. శంకర్ భూమి, **దక్షిణం:** వనపర్తి నుండి కాశీంనగర్ R&B రోడ్డు, **తూర్పు:** కె. మోతీలాల్ భూమి, **పడమర:** కె. గెనియ్య భూమి.	29-05-2026	04-03-2025	Rs.15,47,461 (08/05/2026)
6	శ్రీ లక్ష్మీనారసింహ ఎలక్ట్రికల్ అండ్ శానిటరీ స్టోర్స్ / UGM-RLMS0000016781	సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ రెవెన్యూ మరియు మున్సిపాలిటీ, హుజూర్‌నగర్ టౌన్ మరియు మండలం, ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్‌లో వెనుకవైపు ఏరియా వద్దగల 220 చ.గజాలు లేదా 183.94 చ.మీటర్ల విస్తీర్ణం ప్లాట్ నం.17 బ్లాక్ నం.18, ఖాళీప్లాట్ సర్వే నం. 177/6, 177/6/1, 177/6/1, 177/1 కలిగిన స్థిరాస్తి యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 18 55'.0లో ఖాళీ ప్లాట్, **దక్షిణం:** పరిమి శ్రీనివాస్ కుమార్ 55'.0లో ప్లాట్ నం.16, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు 36'.0, **పడమర:** ప్లాట్ నం.(30) 36'.0	29-05-2026	01-02-2025	Rs.23,21,541 (08/05/2026)

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా బకాయి తిరిగి చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు / లేదా వారి హామీదారు (లు) (వర్తించు విధంగా) ఇందుమూలంగా కోరబడుతున్నారు. లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు తరువాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

తేది: 23-06-2026
ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, ప్రూడెంట్ ARC లిమిటెడ్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయము
Email:knrcmnr@rediffmail.com
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
No.E1/DB/MCK/8201/272/2026-27, తేది:22-06-2026
సుడా (SUDA) ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని సుడా కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్ యొక్క మిగిలిన నిర్మాణ పని. మొత్తం అంచనా వ్యయం: 200.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 25-06-2026న సా. 4.00గం., బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 04-07-2026న సా. 4.00గం., తదుపరి వివరాలను www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చును
DIPR RO.No. 4774-PP/CL/ADVT/2026-27, Dt: 23-06-2026 సం/- కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-49, SLP జోన్:CMC
కొటేషన్ ప్రకటన
No. 20/EE/CIR-49/SLPZ/CMC/2026-27, తేది: 23-06-2026.
శేరిలింగంపల్లి సర్కిల్-49, SLP జోన్, CMC పరిధిలో క్రీడా ప్రాంగణం (Sports Arena) కొరకు కొన్ని వస్తువులను సరఫరా చేయుట కొరకు కొటేషన్ ప్రకటన నం. 20/EE/CIR-49/SLPZ/CMC/2026-27, తేది: 23-06-2026. వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, శేరిలింగంపల్లి సర్కిల్-49 కార్యాలయం నుండి పొందవచ్చును. ఈవెంట్ల తేదీలు దిగువ వివరించబడినవి. **ఈవెంట్లు :** కొటేషన్ల దాఖలుకు ప్రారంభ తేది: 24-06-2026న ఉ.10.30గం. **ఈవెంట్లు :** కొటేషన్ల దాఖలుకు చివరి తేది: 01-07-2026న మ. 2.00గం. **ఈవెంట్లు :** ధర బిడ్ తెరుచు తేది: 01-07-2026న మ. 2.30గం. **సంబంధిత అధికారి చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, శేరిలింగంపల్లి సర్కిల్-49, శేరిలింగంపల్లి జోన్, CMC, మండల రెవెన్యూ ఆఫీస్ దగ్గర, శేరిలింగంపల్లి. తదుపరి వివరాలను వెబ్‌సైట్ www.ghmc.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్-49, CMC
DIPR- Ro.No.4818-PP/CL/ADVT/2026-27, తేది: 23-06-2026

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సిండికేట్ Syndicate
కొంపల్లి శాఖ: సర్వే నెం. 160, ప్లాట్ నెం. 9, సెంట్రల్ పార్క్, NH-7, మేడ్చల్ రోడ్, కొంపల్లి, హైదరాబాద్-500014. ఫోన్: 73829 32199, 82472 94930
బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన
క్రింద పేర్కొన్న బంగారు రుణ ఖాతాలకు సంబంధించి, బ్యాంకులో తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. ఈ వేలం 09.07.2026 తేదీన ఉదయం 11:00 గంటలకు, పైన పేర్కొన్న శాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	బంగారు ఆభరణాల నికర బరువు (గ్రా॥లలో)	రిజర్వు ధర (రూ.)
1.	180449013835	90.00	Rs.11,94,750/-
2.	164110943769	48.50	Rs.6,43,840/-
3.	164123779017	167.50	Rs.22,23,570/-

గమనిక: వేలం ప్రకటనలో పేర్కొన్న రిజర్వు ధర, వేలం జరిగే తేదీన ఉన్న మార్కెట్ ధరను బట్టి మారవచ్చు.
పై పేర్కొన్న వేలం క్రింది షరతులకు లోబడి నిర్వహించబడుతుంది: 1. వేలంలో ఆభరణాలు "ఎలా ఉన్నవి అలా" పద్ధతిలో విక్రయించబడతాయి., 2. వేలం ప్రకటనలో పేర్కొన్న రిజర్వు ధర, వేలం తేదీన ఉన్న మార్కెట్ ధరను బట్టి మారవచ్చు, 3. విజయవంతమైన బిడ్డర్ మొత్తం బిడ్ మొత్తాన్ని వెంటనే చెల్లించి, ఆభరణాలను తన స్వంత బాధ్యత మరియు సంభావ్య ప్రమాదాలను బిడ్డర్ స్వయంగా స్వీకరించాలి. ఇందుకు సంబంధించి ఏ కారణంగానైనా బ్యాంకుపై ఎటువంటి హక్కు లేదా క్లెయిమ్ చేయలేడు/చేయలేరు. 4. బ్యాంకు తన స్వంత నిర్ణయాధికారంతో, అవసరమని భావించినట్లయితే ఖాతాలో తాకట్టు పెట్టిన అన్ని లేదా కొంతమంది ఆభరణాలను మాత్రమే వేలానికి పెట్టే హక్కును కలిగి ఉంటుంది. అలాగే, ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఎప్పుడైనా వేలాన్ని నిలిపివేయగలదు. 5. ఏ బిడ్‌నైనా కారణాలు తెలియజేయకుండా అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి బ్యాంకుకు సంపూర్ణ హక్కు ఉంటుంది. 6.బ్యాంకు సౌకర్యానుసారం ఏ దశలోనైనా వేలాన్ని వాయిదా వేయడానికి లేదా భవిష్యత్తు తేదీకి మార్చడానికి హక్కు కలిగి ఉంటుంది. ఇందుకు సంబంధించి ఎవరూ ముందస్తు నోటీసు కోరే హక్కు కలిగి ఉండరు. 7. విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే లేదా వేలం వాయిదా పడేలా లేదా మళ్లీ నిర్వహించాల్సిన పరిస్థితి కలిగించే చర్యలకు పాల్పడితే, అతని/ఆమె నిర్లక్ష్యం వల్ల బ్యాంకుకు కలిగిన నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయవలసి ఉంటుంది. 8. ఏదైనా కారణంతో వేలం విఫలమైతే, బ్యాంకు మరోసారి వార్తాపత్రికలో ప్రకటన ప్రచురించి, ఈ ప్రకటనలో పేర్కొన్న తేదీ తరువాత ఏదైనా తేదీన మళ్లీ వేలాన్ని నిర్వహించవచ్చు.
తేది: 23-06-2026 శాఖ మేనేజర్

అస్సెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్
ACRE MAKING ASSETS WORK
నమోదిత కార్యాలయం: 14వ అంతస్తు, Eros కార్పొరేట్ టవర్, నెహ్రూ ప్లేస్, న్యూ ఢిల్లీ-110019.
టెలిఫోన్: 91-11-43115600 ఫ్యాక్స్ : 91-11-43115618
కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నం.502, C వింగ్, వన్ BKC, రేడియస్ డెవలపర్స్, ప్లాట్ నం. C-66, G-బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి-400051, టెలిఫోన్: 022 68643101
E-mail : acre.arc@acreindia.in Website : www.acreindia.in CIN : U65993DL2002PLC115769

అనుబంధం-IV-A
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
రుణగ్రహీత (లు), సహ-రుణగ్రహీత(లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి రాబట్టుకొనుటకు అస్సెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ [CIN:U65993DL2002PLC115769] (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టబడిన /చార్జ్ చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఎన్నదో అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత (లు), సహ-రుణగ్రహీత(లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా డిపాజిట్ దిగువ తెలియజేయబడినవి.
సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు

క్ర. సం.	లోన్ అకౌంట్ నం./ ట్రస్ట్ పేరు	రుణగ్రహీత (లు)/ సహ-రుణగ్రహీత(లు)/ తనఖాదారు (లు) / హామీదారు (లు) పేరు	పూర్తి బకాయి మొత్తం (రూ.లో)	రిజర్వు ధర (రూ.లో)	బయానా డిపాజిట్ (రూ.లో)	డిమాండ్ డ్రాఫ్ట్/ RTGS/NEFT ద్వారా బయానా చెల్లింపు కొరకు బ్యాంకు ఖాతా వివరాలు
1	14388237/ ACRE 158 TRUST	1) ఆకవరం ప్రవీణ్ కుమార్ రెడ్డి 2) ఆకవరం శ్రావణి	22-06-2026 నాటికి రూ. 27,37,110.44/- (ఇరవై ఏడు లక్షల ముప్పై ఏడు వేల నూట పది రూపాయలు నలభై నాలుగు పైసలు మాత్రమే) తేది: 23-06-2026 నుండి చెల్లింపు మరియు మొత్తం వసూలు అయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కూడా చెల్లించవలెను.	11,90,000/-	1,19,000/-	ఖాతా పేరు : ACRE-158-TRUST ఖాతా నంబరు: 0901102000041876 బ్యాంక్ : IDBI బ్యాంక్ IFSC Code: IBKL0000901
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీ నగర్ మండలం, మహదేవ్‌పూర్ గ్రామం వద్ద గల 360 చ.గ.లు లేదా 300.96 చ.మీ.ల విస్తీర్ణంలో సర్వే నం.లు 117, 120, 121, 122లో ప్లాట్ నం.లు 144 మరియు 150 కలిగిన ఆస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 148, తూర్పు: ప్లాట్ నం. 151 మరియు ప్లాట్ నం. 152, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు.						
2	14347590/ ACRE 158 TRUST	1) చెప్పల స్వామి 2) చెప్పల కళ్యాణి	22-06-2026 నాటికి రూ. 28,18,119.65/- (ఇరవై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల నూట పందొమ్మిది రూపాయలు అరవై ఐదు పైసలు మాత్రమే) తేది: 23-06-2026 నుండి చెల్లింపు మరియు మొత్తం వసూలు అయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కూడా చెల్లించవలెను.	11,90,000/-	1,19,000/-	ఖాతా పేరు : ACRE-158-TRUST ఖాతా నంబరు: 0901102000041876 బ్యాంక్ :IDBI Bank IFSC Code: IBKL0000901
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీ నగర్ మండలం, మహదేవ్‌పూర్ గ్రామం వద్ద గల 350 చ.గ.లు లేదా 292.645 చ.మీ.ల విస్తీర్ణంలో సర్వే నం.లు 117, 120, 121, 122లో ప్లాట్ నం.లు 162 మరియు 163 దక్షిణం భాగం గల కలిగిన ఆస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 163/ ఉత్తర భాగం, దక్షిణం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం. 182 మరియు గుడి, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు. ప్లాట్ నం. 163కి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 163/ ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నం. 162, తూర్పు: గుడి, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు.						
3	15713373/ ACRE 158 TRUST	1) పాటి వాసుదేవ రెడ్డి 2) పాటి సరిత	22-06-2026 నాటికి రూ. 41,39,987.57/- (నలభై ఒక్క లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఏడు రూపాయలు యాభై ఏడు పైసలు మాత్రమే) తేది: 23-06-2026 నుండి చెల్లింపు మరియు మొత్తం వసూలు అయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కూడా చెల్లించవలెను.	13,60,000/-	1,36,000/-	ఖాతా పేరు : ACRE-158-TRUST ఖాతా నంబరు: 0901102000041876 బ్యాంక్::IDBI Bank IFSC Code: IBKL0000901
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: భువనగిరి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ వార్డు నం. 5 మరియు బ్లాక్ నం. 6లో యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణం మరియు మండలంలోని 'సన్ సిటీ' వద్ద 400 చదరపు గజాలు లేదా దానికి సమానమైన 334.4 చదరపు మీటర్ల విస్తీర్ణం, సర్వే నంబర్లు 449/భాగం, 448/భాగం మరియు 444/భాగంలోని ప్లాట్ నం. 150/ పశ్చిమ భాగం యొక్క ఆస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 141 మరియు 142 (భాగం), తూర్పు: ప్లాట్ నం. 151, పడమర: ప్లాట్ నం. 149						
4	15081648/ ACRE 158 TRUST	1) రొండ్ల శ్రీనివాస్ రెడ్డి 2) రొండ్ల శ్రీదేవి	22-06-2026 నాటికి రూ. 42,18,637.56/- (నలభై రెండు లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు యాభై ఆరు పైసలు మాత్రమే) తేది: 23-06-2026 నుండి చెల్లింపు మరియు మొత్తం వసూలు అయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కూడా చెల్లించవలెను.	13,60,000/-	1,36,000/-	ఖాతా పేరు : ACRE-158-TRUST ఖాతా నంబరు: 0901102000041876 బ్యాంక్ :IDBI Bank IFSC Code: IBKL0000901
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం,యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, పెంచికల్‌పహాడ్ గ్రామం వద్ద గల CSR డెవలపర్స్ (ఇండో ఇకో హైవే హైట్స్) యొక్క సర్వే నం.లు 202/2, 202/3, 203/1 మరియు 205/1లో (లేఅవుట్ పర్మిట్ నెం. 75/LO/PIG/HMDA/2016), 400 చ.గ.లు లేదా 334.4 చ.మీ.ల విస్తీర్ణంపు ఏరియా, ప్లాట్ నం. 91 మరియు 92 కలిగిన యావత్తూ మరియు ప్లాన్ జతపరచి ఉన్నది. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 93, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నం. 107 మరియు 108, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు.						

ఇందులో పైన తెలిపిన స్థిరాస్తులు కలుపుకుని హక్కు(లు), టైటిల్(లు), ప్రయోజనం (లు), దానిలో సెక్యూరిటీ (లు), తాకట్టు(లు)మరియు /లేదా హామీ(లు) అన్నింటితో సహా పై రుణఖాతా(లు) పైన ఏర్పాటు చేయబడిన కాలమ్‌లో స్పష్టంగా తెలియజేయబడిన ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న అస్సెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్‌కు కేటాయించబడినవి.

వేలం ప్రక్రియ గురించి ముఖ్యమైన సమాచారం

1	బిడ్ దాఖలుకు చివరి తేది	28-07-2026న లేదా ఆలోగా సా. 4.00 గం.
2	బిడ్ల దాఖలు ప్రదేశం	అస్సెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్, 1వ అంతస్తు, ప్రెస్టీజ్ నగ్గెట్, ఆఫీసు యూనిట్ నం. 101, ఇన్‌ఫాంట్రీ రోడ్, బెంగళూరు, కర్నాటక- 560001. లేదా మాకు ఇ-మెయిల్ చేయండి: Rohan.Sawant@acreindia.in
3	వేలం తేది మరియు సమయం	29-07-2026న మ.02.30 గం.ల నుండి 3.30 గం.ల వరకు
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	https://bankeauctions.com
5	సంప్రదించు వివరాలు	టోల్ ఫ్రీ నెం.: 1800-209-2989
6	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	ముందస్తు అనుమతిపై
7	అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ దర్శించండి: www.acreindia.in .in / https://bankeauctions.com	

తేది: 24-06-2026
ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, అస్సెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్